తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

ఆదివారం
14 డిసెంబర్ 2025

పేజీలు : 10

## తాయిలాలతో
# ఓటర్లకు గాలం

### డబ్బులు, మద్యం, చీరలు పంపిణీ




**మల్దకల్ డిసెంబర్ 13 (జనంసాక్షి)**
గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు జాతకం మరికొన్ని గంటల్లోనే తేలునున్నది. అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకునే ఓటర్ జాబితా ముందు పెట్టుకుని అనుకూలమైన వారిని ఎవరో చూసుకుంటు ఇంటింటి డబ్బులు పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. ఖర్చుకు ఏమాత్రం లేకుండా వెనకాడు లేకుండా గ్రామాలలో ఇప్పటికే డబ్బులు చీరలు మద్యం పంపిణీ పూర్తి చేశారు. చికెన్ భోజనాలతో విందులకుఒక కుటుంబంలోని ఎక్కువ ఓట్లు ఉంటే వాటికి ఒక రేటు పెట్టి గంపగుత్తగా కొనుగోలు చేశారు.ఓటుకు వెయ్యి నుంచి 2000 రూపాయల వరకు పలుకుతుంది. మరి కొన్ని గ్రామాల్లో ఓడిపోతామని భయంతో ఒక ఓటుకు మూడు నుంచి నాలుగు వేలు కొరకు పంచారు.పట్టణాలకు వెళ్లి భోజనాలు,మద్యం బిర్యానీలతో మునిగిపోయారు.వలస వెళ్లిన ఓటర్లను గ్రామాలకు రప్పించి వారికి రాను పోను కిరాయిలు చార్జీలు అప్పజెప్పారు.ముఖ్యంగా కుల సంఘాల ఓట్లపై అభ్యర్థులు కన్నేసి కొంతమంది ఓటర్లకు మల్దకల్ జాతరలో మందు విందులతో డిన్నర్లు ఇస్తూ అభ్యర్థులు వారికి ప్రతిరోజు ఉదయం టిఫిన్లు మధ్యాహ్నం భోజనాలు రాత్రి మందు ఇస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. ఓటర్లకు ఐదు మంది చొప్పున డిన్నర్లుఇచ్చి ఫోన్ పేల ద్వారా డబ్బులు చెల్లించారు.మరి కొంతమంది ఓటర్లకు ఫోన్ పే ల ద్వారా చెల్లింపులు చేసి ఓటర్లను గంపగుత్తగా కొనుగోలు చేశారు.ఎప్పుడు కూడా ఇంత ఖర్చు చేయలేదని అభ్యర్థులు అంటున్నారు.

## వీపనగండ్లలో..
# హోరాహోరీ ప్రచారం



**వీపనగండ్ల, డిసెంబర్ 13 (జనం సాక్షి)**
వీపనగండ్ల గ్రామపంచాయతీకి జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో వివిధ ప్రధాన రాజకీయ పార్టీలు బలపరిచిన అభ్యర్థుల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. ఈనెల 17వ తేదీన జరిగే సర్పంచ్ ఎన్నికలలో నువ్వా? నేనా? అన్నట్టుగా ప్రచారం నిర్వహించుకుంటున్నారు. స్థానిక ఓటర్ల అభిప్రాయం ప్రకారం బిఆర్ఎస్ బలపరిచిన జోల్లు దేవమ్మ, ప్రజా సంఘాల నాయకులు బలపరిచిన దయ్యపు రేణుక, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పార్వతమ్మ, స్వతంత్ర అభ్యర్థి రేణుక ఏల్లేష్ సర్పంచ్ ఎన్నికల బరిలో ఉన్నారు. స్థానికుల వివరాల ప్రకారం సర్పంచ్ అభ్యర్థుల బలాబలాలు వివరాల ప్రకారం జోల్లు దేవమ్మ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి స్థానికంగా ఉండడం,మంచి వ్యక్తిత్వం గల మహిళగా గుర్తింపు పొందడం, వర్గ భిన్నాభిప్రాయాలు వదిలేసి అందరూ ఒకే అభిప్రాయంతో ప్రచారం చేయడం, కరుణాకర్ రెడ్డి, ముంత మల్లయ్య యాదవ్, ముంత శివ, జొల్లు నారాయణ ఆధ్వర్యంలో అందరూ ఒకే అభిప్రాయంతో ప్రచారం నిర్వహించడం స్థానికుల నుండి మహిళల నుండి స్పందన రావడం గెలుపు అవకాశాలకు కారణంగా చెప్పవచ్చని అన్నారు. చదువు లేకపోవడం బలహీనతగా ప్రతిపక్షాలు చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తిగా మీసాల పార్వతమ్మకు అధికార పార్టీ, మండల కేంద్రాన్ని అభివృద్ధి పరిచిన జూపల్లి కృష్ణారావు, రత్నగిరి ఫౌండేషన్ ద్వారా జూపల్లి అరుణ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు, నాయకులు, కార్యకర్తలు నిర్వహిస్తున్న ప్రచార శైలి గెలుపు అవకాశాలుగా *మిగతా 3లో..*

# పేరపల్లిలో 181 లీటర్ల
# అక్రమ మద్యం పట్టివేత



**నారాయణపేట డిసెంబర్ 13(జనం సాక్షి):**
ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా నారాయణపేట మండలం పేరపల్లి గ్రామంలోని అశోక్ గౌడ్ కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు పక్కా సమాచారం అందడంతో నారాయణపేట టౌన్ పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో మొత్తం 181 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకొని నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు రూ.65,600గా నిర్ధారించబడిందని తెలిపారు. అక్రమంగా మద్యం నిల్వ ఉంచినందుకు సంబంధిత వ్యక్తి అశోక్ గౌడ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొన సాగిస్తున్నామని నారాయణ పేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం, డబ్బు పంపిణీపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి

### పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాల సందర్శించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 13 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లాలో రెండవ విడతలో ఆదివారం నారాయణ పేట, దామరగిద్ద, ధన్వాడ మరికల్ మండలాల పరిధిలోని గ్రామాలలో నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను సమర్థ వంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ రెండో సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ధన్వాడ, నారాయణపేట పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూ షన్ రిసెప్షన్ కేంద్రాలను శనివారం పరిశీలించారు. ఈ సందరరేగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్‌ను, ఏర్పాట్లను పర్యవేక్షించారు. మొదటి విడ త పోలింగ్ లో విధులు నిర్వ హించిన వారిలో కొందరు రెండో విడత పోలింగ్ విధులకు నియమింపబడ్డారని, తొలి విడత ను విజయవం తంగా ముగించిన విధంగానే రెండో విడత పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను ఒకటికి రెండుసార్లు క్షుణ?ంగా చెక్ చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ను పర్యవే క్షించే అవకాశం ఉందని, పోలింగ్ కేంద్రాల్లో కెమెరాల ను ఎవరూ ఆఫ్ చేయవద్దని ఆమె సూచించారు. పోలింగ్ కేంద్రాల లోపలికి పోలీసులు వెళ్లరాదని, కేంద్రాల ఆవర ణలోనే బందోబస్తు చేయాల ని కలెక్టర్ సూచించారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లా డారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. *మిగతా 4లో..*



## మద్దతు ఇవ్వండి మార్పు చూపిస్తాం : మీసాల రేణుక ఎల్లేష్

**వీపనగండ్ల, డిసెంబర్ 14 (జనం సాక్షి) :** వీపనగండ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పోటీకి జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో మీసాల రేణుకకు మద్దతుగా తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రామన్న మాదిగ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మీసాల రామన్నకు రేణుక ఎల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచ్ పోటీకి జరుగుతున్న ఎన్నికలలో ప్రజలు నాకు మద్దతు ఇస్తే మార్పు చూపిస్తానని తెలిపారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను అధికార పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చించి వారి సహకారంతో సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రైలుకు మద్దతుగా కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**మక్తల్, డిసెంబర్ 13 (జనంసాక్షి)**
మక్తల్ మండలంలోని చిన్నగోపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. గోప్లాపూర్ సర్పంచ్ అభ్యర్థి వీరారెడ్డి కత్తెర గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జుట్ల హనుమంతు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచి కృష్ణయ్య శెట్టి, విష్ణువర్ధన్ రెడ్డి, శివ శంకర్, లక్ష్మణ్, నారాయణ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్‌లకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**నారాయణపేట డిసెంబర్ 13(జనం సాక్షి):**
లయన్స్ క్లబ్ నారాయణ పేట,వారియర్స్ డిఫెన్స్ అకాడమీ సహకారంతో అగ్నివీర్‌లో ఉద్యోగాలు సాధించిన యువకులను శనివారం స్థానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు క్లబ్ అధ్యక్షులు సరిత బట్టాడ్ మాట్లాడుతూ దేశానికి సేవ చేయాలన్న లక్ష్యం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. దేశం బాగుంటేనే దేశంలోని ప్రజలు బాగుంటారని అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో సాయినాథ్, రాధా సదానందం, భీమ్ చందర్ గౌడ్, సాయినాథ్, కృష్ణమూర్తి, సత్యనారాయణ దూత్, రవి కుమార్ గౌడ్, శేషమ్మ, పూరి వెంకటేష్, పోలేపల్లి రాజేష్, వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు, బాలు తదితరులు పాల్గొన్నారు.




# ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా నూతన డివిజన్లు..

**- పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం**
**- జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర న్‌ను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్**

**పటాన్చెరు డిసెంబర్ 13 (జనం సాక్షి)**
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి డివిజన్ల విభజన ప్రక్రియను జనాభా, ఓటర్ల ప్రాతిపదికన చేపట్టాలని.. పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ ఆర్వి కర్ణన్‌ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని బల్దియా కార్యాలయంలో కమిషనర్‌ని కలిసి నూతన డివిజన్ల ఏర్పాటుపై అభ్యంతరాలను నివేదిక రూపంలో అందించారు. ఈ సందర్భంగా ప్రజలు, పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యంతరాలను, సలహాలను కమిషనర్‌కు వివరించారు. ప్రధానంగా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో రూ.లక్ష 20 వేలకు పైగా ఓటర్లు, రెండు లక్షల జనాభా నివసిస్తుందని తెలిపారు. పాత అమీన్పూర్ మండలం, అమీన్పూర్ మున్సిపల్ కలిపి కేవలం రెండు డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేశారని.. పరిపాలన వికేంద్రీకరణ, సౌలభ్యం కోసం కిష్టారెడ్డిపేట, బీరంగూడ, అమీన్పూర్, పిజిఆర్ కాలనీల పేరిట 30 వేల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో తెల్లాపూర్, ముత్తంగి డివిజన్లు ఏర్పాటు చేశారని.. వీటి పరిధిలో గల రెండు పడక గదుల ఇళ్ళ సముదాయాల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు అనగా తెల్లాపూర్, వెలిమల, కొల్లూరు, ముత్తంగి పేరుతో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని కోరారు. తెల్లాపూర్ పరిధిలోని 450 గృహాలు ప్రస్తుతం భారతీ నగర్ డివిజన్ పరిధిలో ఉన్నాయని.. వీటిని తిరిగి తెల్లాపూర్ డివిజన్లో కలపాలని కోరారు. ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండే విధంగా పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం సైతం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్.. అభ్యంతరాలను, సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.





## "ఒక్క అవకాశం ఇవ్వండి కూచనపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను"

**- సర్పంచ్ అభ్యర్థి మంద కవిత**

**హుస్నాబాద్, డిసెంబర్ 13 జనం సాక్షి :**



హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంద కవిత మహేశ్వర్ రెడ్డి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి ఇంటికీ తిరిగి ప్రజలను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూచనపల్లి గ్రామ సర్పంచ్‌గా ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో చేపట్టాల్సిన అనేక అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం ప్రయత్నిస్తానని, ముఖ్యంగా గ్రామంలోని పెద్ద వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం కోసం ప్రత్యేకంగా కృషి చేసి సాధిస్తానని తెలిపారు. అలాగే గ్రామానికి అవసరమైన లింక్ రోడ్ల నిర్మాణం, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా ఇళ్ల మంజూరు జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని వెల్లడించారు.



# కార్యకర్తలకు అండగా నీలం

**నల్లవల్లిలో గ్యాస్ సిలిండర్ పేలి కార్యకర్త ఇల్లు దగ్ధం**
**యాభై వేల ఆర్థిక సహాయం అందజేత**





**పటాన్చెరు డిసెంబర్ 13 (జనంసాక్షి)**
పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం నల్లవల్లిలో ప్రమాదవశాత్తు శుక్రవారం నాడు గ్యాస్ సిలిండర్ పేలి కాంగ్రెస్ కార్యకర్త కుమ్మరి ప్రశాంత్ ఇల్లు దగ్ధం అయిన ఘటన, అనారోగ్యంతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న మంగలి విష్ణు, గాండ్ల జగదీష్, బొడ్డు వికాస్ బాధితులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అండగా నిలిచారు. శనివారం ఉదయం బాధిత కుటుంబ సభ్యులను, అనారోగ్యం బారిన పడిన వారిని పరామర్శించారు. ఇల్లు దగ్ధం అయిన కుమ్మరి ప్రశాంత్ కుటుంబ సభ్యులకు యాభై వేల ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు, బొంతపల్లి ఆలయ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, శంకర్,వీరారెడ్డి, మహేందర్ రెడ్డి, అశోక్, మహేష్, గారెల మల్లేష్, వీరేశ్, తుడుం శ్రీనివాస్, వెంకటేష్, నాగరాజు, మురళి గౌడ్,శివ,నవీన్, కిరణ్, కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**హస్తాల్పూర్ బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి నరసింహారెడ్డి**

**వెల్దుర్తి డిసెంబర్ 13 జనం సాక్షి**
తాను పదవిలో లేనప్పుడే గ్రామ అభివృద్ధి కోసం సుమారు 30 లక్షల రూపాయలు తన సొంత నిధులతో రోడ్డు వాటర్ ప్లాంట్లు గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాట చేయడం జరిగిందని బిహెరేస్ సర్పంచ్ అభ్యర్థి నంసింహారెడ్డి అన్నారు గ్రామ పంచాయతీ ఎన్ని కల్లో తాను సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నా నని నన్ను గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామంలో ప్రభుత్వ నిధులే కాక నా తమ్ముడు ఎన్నారైగా స్థిరపడ్డాడని అతడు అతని సహకారంతో గ్రామానికి మరెన్నో సొంత నిధులు సొంత నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడి జిల్లాలోని ఒక ఆదర్శ గ్రామంగా హస్తాల్పూర్ గ్రామాన్ని తీర్చి దిద్దుతానని చిరకాల వాంఛని ఆయన అన్నారు. గతంలో



అభివృద్ధికి నోచుకోలేదని నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లేలా కృషి చేస్తానని అన్నారు.

# నేడే మల్లన్న కళ్యాణం

● సర్వాంగ సుందరంగా తోట బావి కల్యాణ వేదిక ● ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు





**కొమురవెల్లి, డిసెంబర్ 13 (జనం సాక్షి)**
తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా విరాజిల్లుతున్న కొమురవెల్లి కోరమీసాల మల్లన్న కళ్యాణానికి తోట బావి ప్రాంగణం సిద్ధమవుతుంది. ఆదివారం 10:45 నిమిషాలకు బలిజ మేడలాంబ, గొల్లకేతమ్మ లను మల్లన్న పసుపు (బండారి)తో లగ్గం ఆడనున్నారు. మేళతాలలతో పట్టు వస్త్రాలు, ముత్యాల తళంబ్రాలు ప్రభుత్వం తరుపున అధికారులు సమర్పించనున్నారు.

**పీఠాధీపతి పర్యవేక్షణలో కళ్యాణం:**
పీఠాధీపతి శ్రీ 1008 మహామండలేశ్వర్ డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి స్వామిజీ పర్యవేక్షణలో వీరాశైవ ఆగమశాస్త్రం ప్రకారం జరుగనున్న మల్లన్న కళ్యాణంకు వరుడు మల్లికార్జున స్వామి తరుపున పడిగన్నగారి వంశస్తులు, వధువులు మేడలాంబ, కేతాకాంబ తరుపున మహాదేవుని వంశస్తులు పెండ్లి పెద్దలుగా వ్యవహరించనున్నారని ఆలయ ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున తెలిపారు.

**40 వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం:**
మల్లన్న కళ్యాణంను విక్షించేందుకు వేలాదిగా తరలివచ్చే మల్లన్న భక్తుల కోసం అన్నదానాలు, ప్రసాదాలు చలువ పందిల్లు, త్రాగునీరు, లైటింగ్, మరుగుదొడ్లు, పార్కింగ్, వీక్షించేందుకు ఎల్ ఈ డీ స్ర్కీన్, ప్రత్యక్ష గ్యాలరీలుఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈ ఓ టీ వెంకటేష్ తెలిపారు.

**పటిష్ట బందోబస్త్:**
సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసీపీ సదానందం, చేర్యాల సీఐఎల్ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ మహేష్ తో కలిసి పోలీసులకు దిశా, నిర్దేశం చేశామని తెలిపారు. సుమారు 350 మంది పోలీసులతో, సీసీ కెమెరాల పర్యవేక్షణలో భక్తులకు ఏలాంటి అవాంఛనీయా సంఘటనలు జరుగకుండా బందోబస్త్ చేస్తున్నట్లు తెలిపారు.

# వీపనగండ్లలో హోరాహోరీ ప్రచారం



చెప్పుకోవచ్చని స్థానికులు అనుకుంటున్నారు. కుటుంబ సభ్యులు ఇప్పటివరకు ప్రచారంలో చురుకుగా పాల్గొనక పోవడం, గతంలో కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో పని చేయడం, ప్రజలతో కలిసి మెలిసి ఉండకపోవడం, డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తే ప్రభుత్వం ఉద్యోగం కోసం మధ్యలోనే రాజీనామా చేసి అవకాశం ఉందని, కాంగ్రెస్ పార్టీలో బలంగా ఉన్న ఒక బీసీ నాయకుని వర్గం ప్రజా సంఘాల అభ్యర్థికి మద్దతు ఇస్తుండడంతో కాంగ్రెస్ ఓట్లు చీల్చే అవకాశం ఉండడం, కుటుంబ సభ్యులు ప్రత్యక్షంగా ప్రచారంలో పాల్గొనకపోవడం, సర్పంచ్ పదవి కోసమే పార్టీ మారడం,ముందుగా ప్రకటించినట్లు మంచి గుర్తింపు ఉన్న వ్యక్తికి టికెట్ ఇవ్వక పోవడం, ప్రతిపక్ష పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తుల పట్ల కాంగ్రెస్ నాయకులు అసంతృప్తిగా ఉండడం,బలహీనతలుగా స్థానికులు అనుకుంటున్నారు. ప్రజా సంఘాలు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలు బలపరిచిన వ్యక్తిగా దయ్యపు రేణుక రాధాకృష్ణ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ ప్రచారం నిర్వహించు కుంటున్నారు. స్థానికుల వివరాల ప్రకారం విజయ అవకాశాలు అంచనా వేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాల ఓటర్లు ఓటు వేసే అవకాశం ఉందని, మంచి వ్యక్తిత్వం గల మనిషి, అందర్నీ నవ్వుతూ పలకరించే వ్యక్తి, సమస్యలను శ్రద్ధగా ఓపిక గ వినే అలవాటు,స్వార్థం లేకపోవడం,గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేసిన బీసీ నాయకుడు ఎత్తం కృష్ణయ్య దయ్యపు రేణుకకు మద్దతు ఇవ్వడం,సిపిఎం రాజకీయ పార్టీ మద్దతు ఇవ్వడం,యువతి యువకులలో మంచి గుర్తింపు ఉండడం, ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో అంగన్వాడి ఆశా కార్యకర్తల సమస్యల పైన పోరాడడం విజయ అవకాశాలుగా చెప్పుకోవచ్చు అని స్థానికులు అనుకుంటున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న రేణుక ఎల్లెష్ వివిధ పార్టీల ఓటర్లను ఆకర్షించే అవకాశం ఉందని గెలిచే అవకాశాలు లేకపోయినా ఇతర పార్టీల ఓట్లను చీల్చే అవకాశం ఉందని స్థానికులు అనుకుంటున్నారు. స్థానిక ఓటర్ల నాడి ప్రకారం ఫలితం ఎలా ఉన్న ఈనెల 17వ తేదీ సాయంత్రం వరకు వేచి చూస్తే విజయం ఎవరిది అనేది తెలుస్తుందని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.



## ప్రజాదారణతో ముందుకు దూసుకు పోతున్న సర్పంచ్ అభ్యర్థి

### బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

**మక్తల్, డిసెంబర్ 13 (జనంసాక్షి)**
మక్తల్ మండలంలోని మద్వార్ గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీనివాసరెడ్డి సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాదారణతో ముందుకు దూసుకుపోతున్నాడు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి కి మద్దతుగా మద్వార్ గ్రామంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి శనివారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి డాక్టర్ వృత్తి నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నాడు. ఆ సేవకు అధికారాన్ని ఇవ్వండి మీ గ్రామ సమస్య ఏదైనా సరే పరిష్కరించి గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే విద్యా వంతుడు ఆయనని గ్రామ సర్పంచ్‌గా ఎన్నుకోవాలని కోరారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి రాజకీయ రంగ ప్రవేశం 2019లో మద్వార్, సోమేశ్వర బండ బిజెపి ఎంపీటీసీ అభ్యర్థిగా స్వల్ప మెజారిటీతో ఓటమి చెంది ఎక్కడ కూడా ఓటమి కృంగిపోకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తనకంటూ ప్రత్యేక రాజకీయ గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి డాక్టర్ శ్రీనివాసరెడ్డి. నేడు మళ్ళీ అదే ప్రజా ఆధారణతో స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ బరిలో మాద్వార్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పదిమంది వార్డు సభ్యులతో కలిసి బరిలో ఉన్నారు. మాధ్వార్ గ్రామ ప్రజలు ప్రచారంలో మహిళలు భారీ ఎత్తున పాల్గొని బ్రహ్మరథం పడుతున్నారు. గెలపే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి దేహంగా యువతలో ప్రజాధరణ పొందుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, డాక్టర్ ఆశప్ప, రామకృష్ణ, వడ్ల శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, బాట నరసింహ, పూజారి బాలప్ప, జోగు వెంకటేష్ పాల్గొన్నారు.



## అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీకి స్వాగతం

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 13 (జనం సాక్షి)**
ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఫుట్‌బాల్ ఐకాన్ ప్రపంచ కప్ విజేత లియోనెల్ మెస్సీకి హ ృదయపూర్వకంగా ఉత్సాహంగా స్వాగతం పలికారు. ప్రపంచ క్రీడా దిగ్గజం పట్ల తమ ఉత్సాహాన్ని, అభిమానాన్ని వ్యక్తం చేస్తూ ఒక చిన్న స్వాగతోరణం రూపొందించారు. లియోనెల్ మెస్సీ ఈ సాయంత్రం తెలంగాణకు చేరుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో కలిసి ఒక చిన్న, స్నేహపూర్వక ఫుట్‌బాల్ ఆటలో పాల్గొన్నారు. ఈ సందర్భన రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు,ఫుట్‌బాల్ అభిమానులు, క్రీడా ప్రియులలో అపారమైన ఉత్సాహాన్ని రేకెత్తించింది, ఇది యువ అభ్యాసకులకు చిరస్మరణీ యమైన, సూార్తిదాయకమైన క్షణంగా మారింది. విద్యార్థుల స ృజనాత్మక సంజ్ఞ క్రీడల పట్ల వారికున్న మక్కువను హైలైట్ చేసింది ఫుట్‌బాల్ ద్వారా అంతర్జాతీయ స్నేహ సూార్తిని జరుపుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపల్ సుధీర్ కుమార్ ఉపాధ్యాయులు, పిఈటిలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజా



**మాగనూర్ డిసెంబర్ 13 (జనం సాక్షి)** : మండలంలోని వద్వట్ గ్రామంలో శనివారం లక్ష్మీ కాంత్ రెడ్డి నివాసంలో మహేష్ గంట స్వామి చేతుల మీదుగా అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు అశోక్ గౌడ్ గురుస్వామి, తాళంపల్లి అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో పడి పూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి పడిపూజాలో, పంచామృతా అభిషేకాలు, పసుపు కుంకుమ చందన అభిషేకాలతో పాటు పాటు అష్టోత్తరం, మహా మంగళ హారతి చేపట్టారు. శభరిగిరిశుడికి నైవేద్యం సమర్పించరారు. మాల దారులకు, సివిల్ స్వాములకు భిక్ష ప్రసాదాలు వితరణ చేశారు. ఈ సంధర్భంగా నీలాగౌడ్ గురుస్వామి, విజయ్ గురు స్వాములు ఆధ్వర్యంలో ఆలపించిన అయ్యప్ప స్వామి భజన గీతాలు భక్తులను ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పవన్ గౌడ్ గురుస్వామి, లక్ష్మణ్ గౌడ్ గురుస్వామి,శ్రీధర్ గౌడ్ గురుస్వామి, శేఖర్ గౌడ్ గురుస్వామి, రంజిత్ రెడ్డి గురు స్వామి ఇతర గురు స్వాములు, అయ్యప్పస్వామి సివిల్ స్వాములు దేవల రోజా లక్ష్మీకాంత్ రెడ్డి నరసింహారెడ్డి మైపాల్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచులు రవీందర్ నర్సింలు బసంత్ రెడ్డి మాజీ ఎంపిటిసి సుదర్శన్ గౌడ్ ఆశప్ప మాలాధారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలనలో భాగస్వాములు చేస్తా : రేణుక

**వీపనగండ్ల, డిసెంబర్ 13 (జనం సాక్షి)**



వీపనగండ్ల గ్రామ పంచాయతీకి జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో ప్రజాసంఘాల ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల మద్దతు అభ్యర్థిగా దయ్యపు రేణుక పోటీ చేస్తున్నారు. ఈ సందర్బ ంగా మాట్లాడుతూ నన్ను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ పరిపాలనలో ప్రజలను భాగ స్వాములను చేస్తానని అన్నారు. గ్రామంలో వివిధ వార్డులో తిరుగుతూ ఇంటింటి ప్రచారం ముమ్మరం చేస్తూ తనకు మద్దతుగా నిలిచిన వాడు సభ్యుల గుర్తులకు ఓటు వేసి, ఎన్నికల సంఘం నాకు కేటాయించిన ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలో ముఖ్యంగా డ్రైనేజీ సమస్య ఉందని గ్రామ పంచాయతీ నిధులతో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నా విజయం కోసం క ృషి చేస్తున్న మహిళలకు వార్డు సభ్యులకు, క ృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను వినడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వాటి పరిష్కారమయ్యే దిశగా పరిపాలన చేస్తానని అన్నారు.

# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించాలి

## పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి

రూట్, జోనల్, నోడల్ అధికా రులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఆదేశిం చారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ?ంగా పరిశీలించుకోవాలని, అదనపు సామా గ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికా రులను సంప్రదించాలని తెలిపారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలన్నారు. ఆదివారం సరిగ్గా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించాలని, అలాగే మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టాలనీ, ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత అబ్జర్వర్ ఆదేశాల అనంతరమే ఫలితాలను వెల్లడించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి సందే హాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కాగా జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, శ్రీను దామరగిద్ద, మరికల్ పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్లను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించా రు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ల మీద ఉన్న శ్రద్ధ హాస్టల్ విద్యార్థుల పైన లేకపోవడం సిగ్గుచేటు

**- పాలమూరు విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ సతీష్**

**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 13 (జనం సాక్షి):**




ఉమ్మడి పాలమూరు జిల్లాలో జైల్‌ల కన్నాహీనంగా సంక్షేమ హాస్టల్స్ ఉన్నాయి. ఈ సందర్భంగా పాల మూరు విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ రాష్ట్రములో హాస్టల్స్ దుర్భర పరిస్థితులలో ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది. సన్న బియ్యం ఇస్తున్నరు అంటు న్నారు కానీ, సన్న బియ్యం పేరుతో అక్రమాలు పెద్ద అవినీతి జరుగుతు ంది. పాలిష్ బియ్యం హాస్టల్స్‌లో వాడుతున్నారు. మెరిగేలా పురుగుల అన్నం విద్యా ర్థులు తింటున్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పక్క భవనాలు లేక అద్దె భవనంలో ఇరుకిరుకు గదులల్లో విద్యార్థులు ఉంటున్నారు. పక్క భావనలు నిర్మించాలి అలాగే రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్స్ లో సన్న బియ్యం అంది స్తున్నం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఏమి లేదు. వెంటనే నాణ్యమైన ఆహారం అందించాలి మెస్ క్యాస్మోటిక్ చార్జీలు సరిపోక తీవ్ర ఇబ్బందూ లకు గురవుతున్నారు. మెస్ క్యాస్మోటిక్ చార్జీలు పెంచా లి శాశ్వత వార్డెన్ లను నియమించలి. ప్రతి జిల్లాలో అనేక చోట్ల చివరికి స్వీపర్స్ లేక విద్యార్థులు స్వీపర్స్‌గా పని చేస్తున్నారు. మరుగుదొడ్లు శుభ్రం లేక రోగాల బారిన పడుతున్నారు. ప్రతి రోజు ఏదో ఒక జిల్లాలో ఆహారం బాగా లేక విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు. అంటే సమస్యలు ఎంత తీవ్రతరం ఉందో అర్థం అవుతుంది. వెంటనే ఉన్న సమస్యలు పరిష్కారిం చాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ఊరు అభివృద్ధి కోసమై మీ బిడ్డనై వస్తున్నా..

**- గెలుపు బాటలో పల్లెపాడు సర్పంచ్ అభ్యర్థిగా నాగరాజు**

**మానవపాడు, డిసెంబర్ 13 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని.. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ సహకారంతో.. గ్రామ పెద్దల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు బల పరిచిన పల్లెపాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నాగరాజును భారీ మెజార్టీ తో గెలిపించి గ్రామ అభివృద్ధికి పట్టం కట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా శనివారం ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాతో సత్కరించి గ్రామానికి అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ అభ్యర్థి నాగరాజు కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కూడా స్పందించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే అధిక సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని గ్రామస్తులను కోరారు. రాధాకృష్ణ గౌడ్, బిసి రెడ్డి, పురుషోత్తం, అల్లి బాబు, శేఖర్, యుగంధర్, నరసింహులు, మస్తాన్ మాదిగ,చిన్న బాబు సాబ్, ఆంజనేయులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రెండవ విడత ఎన్నికలకు 700 మంది తో భారీ బందోబస్తు ఏర్పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలకాల మొహరంపు ఎస్పి డాక్టర్ వినీత్

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 13 (జనం సాక్షి):**



నారాయణపేట జిల్లాలో ఈ నెల 14న రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగిం చుకునేలా పోలీస్ అధికారు లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికల నిర్వహిం చాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. జిల్లాలో నారా యణపేట, దామరిగిద్ద, ధన్వాడ, మరికల్ మండ లాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీసు అధికారు లు,సిబ్బంది అందరికి నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ భద్రతాపరమైన సూచ నలు చేశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 700 మంది పోలీసు అధికారులు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేయ డం జరిగిందని, నాలుగు మండలాలలో మొత్తం 28 రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా జరిగిన వెంటనే అక్కడికి చేరుకుని సమస్య పరిష్కరించేందుకు 05 స్ట్రైకింగ్ ఫోర్స్, 05 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వీరు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసులతో సూచించారు. అదేవిధంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న మొబైల్ రూట్ లను,వాటి పరిధిలో కి వచ్చే గ్రామాలు, సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను, ఆక్కడ నియమించిన పోలీస్ అధికారుల వివరాలను పరిశీలించి ఆయా రూట్‌లలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 163 బి.యన్.ఎస్.ఎస్ యాక్ట్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల చుట్టూ 200 మీటర్ల లోపల ఎవ్వరినీ రానివ్వకూడదని ఓటు హక్కు వినియోగించుకోనే వారు పోలింగ్ కేంద్రాలకు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్,ఇతర హాని కలిగించే వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తె వెంటనే సంబంధిత పై అధి కారులు సమాచారం అందిం చాలని అన్నారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ఊరేగిం పు,ర్యాలీలకు అనుమతి లేదని ఎస్పీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐలు ఎస్ఐలు, పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రతతో పోలీస్ సర్వ సిద్ధం

**- గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 13(జనం సాక్షి)**



ఈ నెల 14న జరగనున్న రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మల్దకల్, అయిజ మండలల్లో అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు నిర్వహించబడమైనది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించడంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది, అధికారులు అందరి కృషిని జిల్లా ఎస్పీ హృదయపూర్వకంగా అభినందించారు. ఎన్నికల ప్రక్రియలో కట్టుదిట్టమైన బందోబస్త్, నిబంధనల అమలు, సమన్వయంతో విధులు నిర్వర్తించినందుకు సిబ్బందిని మెచ్చుకొని, ఇదే అంకితభావం తదుపరి దశ ఎన్నికలలో కూడా కొనసాగించాలని సూచించారు. పోలింగ్ బూతుల్లో భద్రత,రూట్ మొబైల్ టీంలు,రూట్ ఇన్చార్జులు, క్యూ.ఆర్.టీ, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు,నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలనీ, అభ్యర్థులు,ఏజెంట్లు, రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలనీ, పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, మద్యం, డబ్బు,ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా, ప్రతి ఓటరు స్వేచ్ఛగా,ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావర ణాన్ని కల్పించాలనీ,చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలనీ, అత్యవసర సమాచారం అందిన వెంటనే పై అధికారులను అప్రమత్తం చేస్తూ, సమన్వయాన్ని పటిష్టంగా కొనసాగించాలనీ,సోషల్ మీడియాలో వ్యాపించే పుకార్లు, తప్పుడు సమాచారాన్ని పర్యవేక్షించి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ,ఎన్నికల సమయంలో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా,ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేసి ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందనీ,ప్రజల భద్రతే మా ప్రధాన ధ్యేయం.శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలను కఠినంగా అణచివేస్తాం, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలి అని, రెండో విడత స్థానిక సంస్థలు ఎన్నికలు మొత్తం 74 గ్రామ పంచాయతీలలో 17 ఏకగ్రీవం కావడంతో మిగిలిన 57



స్థానాలలో గ్రామపంచాయతీ ఎన్ని కలు జరిగుతున్నానవి అని, వాటిలో 40 సమస్యాత్మక, 48 సాధారణ

88 పోలింగ్ లొకేషన్‌లలో 568 పోలింగ్ స్టేషన్లను ఉండగా దీనికి మొత్తంగా 380 మంది పోలీస్ ఫోర్స్ కు గాను 20 రూట్ మొబైల్ పార్టీలు,4 స్ట్రైకింగ్ ఫోర్స్, 2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు,క్యూ ఆర్.టి.లు 4, రూట్ ఇంచార్జ్ లు13 మందిని మిగిలిన సిబ్బందిని పోలింగ్ కేంద్రంలలో నియమించడం జరిగిందనీ జిల్లా ఎస్పి అన్నారు. కార్యక్రమంలో డి.ఎస్పీ. వై మొగిలయ్య,గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను, ఇన్స్పెక్టర్లు,ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరి అభివృద్ధి కోసమై మీ బిడ్డనే వస్తున్నా..

**– ప్రచారంలో జోరు పెంచిన సర్పంచ్ అభ్యర్థి జగ్గుల శివ రాముడు**

**మానవపాడు, డిసెంబర్ 13 (జనం సాక్షి,)** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలోని.. మానవపాడు గ్రామానికి చెందిన జే శివరాముడు సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ ఊరి అభివ ృద్ధి కోసం సర్పంచ్ బరిలో ఉన్నానని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థి శివరాముడుకు తమ స్నేహితులు అండగా నిలిచారు. ఈ సందరరేగా సర్పంచ్ అభ్యర్థి జే శివ రాముడు మాట్లాడుతూ..గ్రామంలోని ప్రతి ఒక్కరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి జగ్గుల శివ రాముడు కోరారు. మన గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ ఇలా అన్ని సమస్యలు పరిష్కరి స్తానని..



ప్రజా శ్రేయస్సు గ్రామ అభివ ృద్ధి నా లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలం దరూ ఊరి అభివ ృద్ధి కోసం మార్పు కోసం కత్తెర గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. గ్రామ సమస్యలపై పూర్తి అవగాహనపై ఉంది అని గ్రామస్తులకు, ముఖ్యంగా వార్డు సభ్యుల సమస్య పరిష్కారానికి నా వంతు క ృషి చేస్తానని.. మీ ఇంట్లో సభ్యుడిగా ఒక తమ్ముడిలా ఒక అన్నలా ఒక కొడుకులా, మీకు తోడు ఉంటానని. గ్రామంలోని సమస్యలను పంచాయతీ అధికారులకు జిల్లా అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి నిరంతరం క ృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి జే శివరాముడు ప్రకటించారు. కాబట్టి గ్రామ ప్రజలందరూ ఊరి అభివ ృద్ధి కోసం మార్పు కోసం ఘనమైన అఖండ మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నానని ఆయన అన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా నాతోపాటు, ప్రతి వార్డు సభ్యున్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఊరి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని జె శివరాముడు అన్నారు. వచ్చిన అవకా శంతో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గ్రామ పెద్దల సమక్షంలోఆయన అన్నారు.

---

### సర్పంచ్ అభ్యర్థికి, జూపల్లి కృష్ణారావు, అరుణ్,

# కాంగ్రెస్ నాయకులే బలం బలగం

**- కాంగ్రెస్ పార్టీ ఓట్లు ఫుల్, కుటుంబ సభ్యుల ఓట్లు నిల్**

**-అనుకుంటున్న స్థానికులు**

**- ప్రచారంలో ప్రత్యక్షంగా పాల్గొనని కుటుంబ సభ్యులు**

వీపనగండ్ల,డిసెంబర్ 14 (జనం సాక్షి)
వీపనగండ్ల గ్రామపంచాయతీకి ఈనెల 17వ తేదీన జరగబోయే మూడో విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన వ్యక్తికి వ్యక్తిగత ఓటు బ్యాంకు లేకపోయినా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక పురావస్తు,సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు, రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి అరుణ్‌ల బలం బలగమే కాంగ్రెస్ అభ్యర్థి గెలవడానికి అవకాశాలు ఉన్నాయని స్థానికులు అనుకుంటున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, ముదిగొండ గోపి, కావలి మహేష్,డిజె శివ,సంగం వెంకటయ్య, వైయస్ వెంకటయ్య, వంగూరు వెంకట్ రెడ్డి, ఆదయ్య, బాలపీరు, బాలు, మాజీ వార్డ్ మెంబర్ ఎల్లయ్య, మాందాపురం రాజు,పెబ్బేటి మహేష్, బాబు,పాము రాజశేఖర్, తదితర కాంగ్రెస్ కార్యకర్తల కృషితో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కోసం



ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను పలకరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ ఫుల్‌గా ఉండడం కలిసి వస్తుందని,మంత్రి జూపల్లి కృష్ణారావు మండల కేంద్రానికి చేస్తున్న అభివృద్ధి చూసి ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేసి అవకాశం ఉందని స్థానికులు అనుకుంటున్నారు. కుటుంబ పరంగా ఓట్లు మాత్రం నిల్, కాంగ్రెస్ పార్టీ నుండి ఓట్లు ఫుల్ అని స్థానికులు అనుకుంటున్నారు.

---

# రెండవ విడత ఎన్నికలకు భారీ బందోబస్తు

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

**విజయోత్సవ ర్యాలీలలు ఊరేగింపులకు అనుమతి లేదు**

**ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలి**

**1150 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ భద్రత**

**వనపర్తి బ్యూరో డిసెంబర్13 జనంసాక్షి**
జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ ,సునిత రెడ్డి, తెలిపారు. మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఎలాంటి ఘటనలు తావులేకుండా నిష్పక్షపాతంగా జరగడంలో పోలీసు అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని ప్రశంసిస్తూ. అదేవిధంగా రెండో విడత ఎన్నికల్లో కూడా విధులు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. రెండవ విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలు గురువారం వనపర్తి జిల్లాలో వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు, మదనపూర్, అమరచింత



మండలాలలో మొత్తం 94 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 1150 మంది పోలీస అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహిం చేదుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... రెండోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియ ముగిసే వరకు పోలీస్ సిబ్బంది సమయసూర్తితో అప్రమత్తంగా వ్యవహరించాలని ఎన్నికల భద్రత, పోలింగ్ ప్రక్రియ, కౌంటింగ్, ఫలితాలు వెల్లడి వరకు విధి నిర్వహణ అనేది సమష్టి బాధ్యతని, ఎన్నికలను విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగ తంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని, సోషల్ మీడియాపై జిల్లా పోలీసుశాఖ నిశిత పరిశీలన ఉన్నది, ఎవరైనా ఎన్నికల విధానానికి అటంకం కలిగించేలా ప్రవర్తించిన తప్పుడు సమాచారం ప్రచారం చేసిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే భవిష్యత్తులో ఎన్నికల వచ్చే ప్రతిసారి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. యువత ఆదర్శంగా ఉండాలని ఎస్పీ కోరారు. విజయోత్సవ ర్యాలీలకు బాణాసంచాకు, డీజే లకు అనుమతి లేదని ఎస్పీ అన్నారు.

---



## ప్రచారంలో టిఆర్ఎస్, బిజెపి నాయకులు

**వీపనగండ్ల, డిసెంబర్ 14 (జనం సాక్షి )**
మండల కేంద్రంలో శనివారం నాడు బిజెపి,బీఆర్ఎస్ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జొల్లు దేవమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కాలనీలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా బిజెపి,బీఆర్ఎస్ పార్టీల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సమాచారాలు పూర్తి అవుతున్న ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని బిజెపి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. అదేవిధంగా మీ యొక్క అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి జొల్లు దేవమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో ప్రతి కాలనీలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రైతుబంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ముంత మల్లయ్య, కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ చాపల సాయిబాబా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండె పల్లి కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ముత్తర్ శివ, వడ్డే రాజు,శేఖర్,అశోక్, చెన్నయ్య,బిజెపి పార్టీ నాయకులు ఆవుల నారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ మండలంలో ముగిసిన పోస్టల్ బ్యాలెట్

**కృష్ణ, డిసెంబర్ 13 (జనం సాక్షి):** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కృష్ణ మండలంలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగుల పోస్టర్ బ్యాలెట్ శనివారం ముగిసింది. ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునేందుకు కృష్ణ ఎంపీడీవో కార్యాల యంలో ఏర్పాటు చేశారు. శుక్రవార 23 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు వేశారు. శనివారం చివరి రోజు సాయంత్రం 2 మంది ఉద్యోగులు ఓటు వేసినట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. కొనసాగిన ఫోస్టల్ మొత్తం 25 మంది, ఉద్యోగులు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని ఎంపిడిఓ విజయలక్షీ తెలిపారు.

## ఎన్నికల ఏర్పాట్లు పూర్తి



**బిపంచాయితీ ఎన్నికలకు మండలానికి చేరుకున్న సామాగ్రి**

**ఎంపీడీఓ విజయం లక్ష్మీ**

**కృష్ణ, డిసెంబర్ 13(జనం సాక్షి):** మూడో విడత పంచాయితీ ఎన్నికలు జరిగే మండలంలో పంచాయితీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్దంగా ఉంచామని ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, పేపర్లు, ముద్రణ,ఎలక్షన్ సామగ్రిలు మండలానికి చేరుకున్నాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా వాటిని భద్రపరచడానికి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందనీ ఎంపీడీవో విజయలక్ష్మి, తాసిల్దారు శ్రీనివాస్, తెలిపారు.

## సర్పంచుల గెలుపుకు.. ఐదు గ్రామాల ఎస్సీ ఓటర్లే కీలకం

**మల్దకల్ డిసెంబర్ 13 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎస్సీ ఓటర్లే కీలకంగా మారింది. నాగర్ దొడ్డి,కుర్తి రావులచెరువు,అమరవాయి మల్దకల్ ,తాటికుంట గ్రామాలలో ఉన్న ఎస్సీ ఓటర్లు కీలకంగా మారడంతో సర్పంచ్ స్థానాలు గెలుపు వీరిపైనే ఆధారపడి ఉంది. వీరు ఓట్లు ఎక్కడ వేస్తే అక్కడ సర్పంచ్ గెలుపొంది అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు. అమరవాయి జనరల్ స్థానంలో ఇద్దరు ఓసి,ఒకరు బీసీ అభ్యర్థులు నిలబడ్డారు. కుర్తిరావులచెరువు జనరల్ స్థానంలో ఇద్దరు బీసీ అభ్యర్థులు కాగా,నాగర్ దొడ్డి జనరల్ స్థానంలో ఇద్దరు బీసీ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మల్దకల్ బీసీ మహిళ స్థానంలో ఇక్కడ నలుగురు పోటీలో ఉన్నప్పటికీ ఇద్దరు మధ్య ప్రధానంగా పోటీ నెలకొంది. ఇక్కడ ఎస్సీల ఓట్లే కీలకంగా మారింది. తాటికుంట బీసీ మహిళ రిజర్వ్ కావడంతో ఇక్కడ కూడా ప్రధానంగా ఎస్సీల ఓట్లే కీలకంగా ఉండడంతో వారు ఎక్కడ ఓట్లు వేస్తే సర్పంచ్ గెలుపు అవకాశాలు ఉన్నాయి.

# నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 13 జనంసాక్షి**
పదేళ్ల బిఆరెస్ పాలనలో గ్రామాలన్ని నిర్వీర్యం అయిపోయాయని, ఎందరో సర్పంచులు అప్పుల బాధలు తాలలేక ఆత్మహత్యలు చేసుకున్న ఉద్ధాంతాలు ఎన్నో ఉన్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం వనపర్తి పట్టణంలోని తన నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు అభివ ృద్ధి పేరా అధినాయకులు అందిన కాడికి దోచుకొని గ్రామస్థాయిలోని సర్పంచులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ప్రభుత్వ పరమైన ఇబ్బందులను తట్టుకోలేక చేసిన అప్పులు తీర్చుకోలేక ఎందరో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఎమ్మెల్యే మేఘారెడ్డి విమర్శించారు. సర్పంచుల ఆత్మహత్యలకు పరోక్షంగా కారణమైన నాయకులు నేడు నిస్సిగ్గుగా గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. పదేళ్లు నియోజకవర్గ అభివ ృద్ధికి పాటుపడితే ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయారని ప్రశ్నించారు.తెలంగాణ సెంటమెంట్ ఉధ ృతంగా ఉన్ననాడే ఓడిపోయిన వ్యక్తివి ఎందరో నాయకుల శ్రమ ఫలితంగా గెలిచి ఒక్కసారి పదవిలో ఉండి వందేళ్ళ సంపాదన సంపాదించుకున్న నీకు గ్రామాల అభివ ృద్ధి గురించి మాట్లాడి నైతిక హక్కు లేదన్నారు. బిఅరెస్ పార్టీ రాష్ట్రంలో అంపశయ్య పై ఉందని మునిగిపోయే పడవలో ఎవరు ప్రయాణం చేయకూడదన్నారు. ఇలాంటి కబ్జాకోరుల మాట లు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. స్వయాన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కూతురు కల్వకుంట్ల కవిత ,వనపర్తి నియోజకవర్గంలో ఓ మాజీ మంత్రి వలన బిఅరెస్ పార్టీ పూర్తిగా నిర్వీర్యమైందని చెప్పిన ఇక్కడి నాయకులకు మాత్రం సిగ్గు శరం లేదని ఆయన విమర్శించారు. తల్లి లాంటి ఆడకూతురులపై ఇస్తానుసారంగా మాట్లాడే నీచుల మాటలు వనపర్తి ప్రజలు నమ్మబోరన్నారు. ఒకరు చెప్పుతో కొడతామని మరొకరు మా పేరు ఎత్తితే పుచ్చ లేచిపోద్ది అని అని హెచ్చరించిన నిస్సిగ్గగా గ్రామాల్లో తిరగడం విడ్డూరంగా ఉందన్నారు. అవినీతి మహావ ృక్షంలో ఉన్న బిఅరెస్ పార్టీని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూకటి వేళ్ళతో పెకిలిస్తుందని ఈ సర్పంచ్ ఎన్ని కలు నిరూపిస్తున్నాయి అన్నారు. ఈ సందర్భంగా ఆయన పెద్దమందడి, గోపా ల్పేట, రేవల్లి, ఖిల్లా ఘణపురం, ఏదుల మండ లాలకు చెందిన పలువురు సర్పంచులను శాలువా లతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్న ఉద్యోగులు

**మక్తల్, డిసెంబర్ 13 (జనంసాక్షి)**
మూడో విడత ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు మక్తల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ లో ఓట్లను ఉద్యోగులు శనివారం వేశారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశాల మేరకు మూడో విడత ఎన్నికల విధులకు వెళుతున్న ఉద్యోగులు ఆర్డర్ కాపీ ఆధారంగా బ్యాలెట్ ఓట్లు వేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవడంతో పోలింగ్ రోజు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్నారు. మఖ్తల్ మండలంలో 39 సర్పంచులు, 340 వార్డుల అభ్యర్థులకు ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎంపీడీవో రమేష్ తెలిపారు.

## విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులకు సన్మానం



**రాజాపూర్, డిసెంబర్ 13(జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులను రాజాపూర్ మండల కేంద్రంలో సన్మానించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. అనంతరం మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన, ప్రతి కార్యకర్త కు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కుచ్చర్ కల్ సర్పంచ్ గంగాపురి వెంకటయ్య గౌడ్, ఖానాపూర్ సర్పంచ్ పూజారి శేఖర్ ముదిరాజ్, నర్సింగ్ తాండ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి, రాజాపూర్ మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, ముస్తఫా, అజీం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తూడి

## ఉమ్మడి పెబ్బేరు మండలంలో పర్యటించనున్నారు,

**శ్రీరంగాపూర్ డిసెంబర్13 జనం సాక్షి**



శ్రీరంగాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదివారం పాల్గొనున్నారు. ఉదయం 8:30 గంటలకు నాగరాల సెంటర్ -1లో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో, (టిఫిన్)ఉదయం 9:00 గంటలకు నాగరాల సెంటర్ -2 గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఉదయం 9:30 గంటలకు నాగరాల సెంటర్-3లో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో, ఉదయం 10::00 గంటలకు కంబాలాపూర్ గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో, ఉదయం 10:30గంటలకు శేరుపల్లి గ్రామంలో, ఉదయం 11:00 గంటకు బునియాదిపురం గ్రామంలో, ఉదయం 11:30 గంటలకు తోమాలపల్లిలో, మధ్యాహ్నం:12:00 గంటలకు శాఖపూర్ (వై) గ్రామంలో, మధ్యాహ్నం :1:00 గంటలకు కంచిరావు పల్లి తాండలో నిర్వహించే కార్యక్రమం లో పాల్గొంటారు. ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పెద్దలు, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, ఎన్,ఎస్, యు,ఐ,సంఘం నాయకులు, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం

**హుస్నాబాద్ డిసెంబర్ 13 జనం సాక్షి:**
కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాల్సిందిగా కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ గంగం నరసింహారెడ్డి, డైరెక్టర్లు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇటీవల ఆలయ నూతన కమిటీగా నియమితులైన చైర్మన్ గంగం నరసింహారెడ్డి, డైరెక్టర్లను మంత్రి పొన్నం ప్రభాకర్ గారు అభినందించి, శాలువాలతో సత్కరించారు. దేవస్థానం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.



# ప్రజాస్వామ్యానికి ఓటే పునాది - శత శాతం ఓటింగ్‌కు పిలుపు

**హుస్నాబాద్ డిసెంబర్ 13 జనం సాక్షి:**
ప్రజాస్వామ్యానికి ఓటే పునాదని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును స్వేఛగా వినియోగించుకోవాలని సంకల్ప స్వఛరేద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈ సందరరేగా శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఆయన విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ, శత శాతం ఓటింగ్ సాధించాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు చైతన్యంతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇదివరకే సంకల్ప స్వఛరేద సేవా సంస్థ ఆధ్వర్యంలో లోక్‌సభ, శాసనసభ ఎన్నికల సందరరేగా సిద్దిపేట జిల్లాలో యువత, ప్రజలు, మహిళా సంఘాలకు ఓటర్ చైతన్యం కల్పించే ఉద్దేశంతో సైకిల్ యాత్ర నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జేరిపోతుల రవీందర్, చొప్పరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బిచ్చగాళ్లకు ఓటు వేస్తారా అంటూ అవమానాలు

## ఇస్లాంపూర్ సర్పంచ్ అభ్యర్థి భీములు ఆవేదన



**తూప్రాన్, డిసెంబర్ 13 (జనం సాక్షి) :** మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భేడ బుడగ జంగాల భీములు తీవ్ర మనస్తాపంతో ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌గా పోటీ చేస్తే "బిచ్చగాళ్లకు ఓటు వేస్తారా?" అంటూ ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.

గ్రామంలో ఎన్నికల ప్రచార సమయంలో మాజీ సర్పంచ్ భర్త జంగం రమేష్, "బిచ్చగాళ్లు కూడా పోటీ చేస్తారా? వారికి మీరు ఓట్లు వేస్తారా?" అంటూ మాట్లాడటం తీవ్రంగా బాధించిందని భీములు తెలిపారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతూ అవి తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము బిచ్చగాళ్లమని ముద్రవేసినా, ఆత్మాభిమానంతో కష్టపడి జీవనం సాగిస్తున్నామని భీములు స్పష్టం చేశారు. తమ వద్ద డబ్బులు లేవని, కాయకష్టం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో డబ్బు ప్రభావం పెరుగుతోందని పేర్కొంటూ, కుటుంబ సభ్యులతో కలిసి మోకాళ్లపై కూర్చుని "మా వద్ద డబ్బులు లేవు – దయచేసి మాకు ఓట్లు వేయండి" అంటూ ప్రజలను వేడుకోవడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన యావత్ తెలంగాణ రాష్ట్ర భేడ బుడగ జంగాల సంఘాలు, ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శారదల భీములుకు మద్దతుగా నిలుస్తున్నట్లు ప్రకటించాయి. తమ డిమాండ్లు నెరవేరే వరకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని భేడ బుడగ జంగాల సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ ఘటన గ్రామంలో రాజకీయంగా, సామాజికంగా తీవ్ర చర్చకు దారి తీసింది.

## ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### సర్పంచ్ అభ్యర్థి సంతోష్ పటేల్



**నాగలిగిద్ద డిసెంబర్13 (జనం సాక్షి)** నాగలిగిద్ద మండలం గుడూరు గ్రామాన్ని ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో అన్ని రకాల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తానన్నారు. తమ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించాలన్నారు. బిరాదర్ సంతోష్ పటేల్ మాట్లాడుతూ ఎంపీ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో అన్ని రకాల అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నాడు. నీటి సమస్య, రోడ్ల సమస్య, మురికి నీటి సమస్య,పాఠశాల మౌలిక సదుపాయాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వికలాంగులకు, వృద్ధాప్య వితంతు పెన్షన్లు అదే విధంగా అర్హులందరికీ రేషన్ కార్డులు అందే విధంగా సహకరిస్తానని తెలిపారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. గ్రామ ప్రజలు అందరూ సహకరించి కత్తెర గుర్తుకు ఓటు వేసి అధిక సంఖ్య మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## మద్దెలబీడు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట డిసెంబర్ 13(జనం సాక్షి):** జిల్లాలో రెండో విడత ఎన్నికల పోలింగ్ జరిగే దామరగిద్ద మండలం మద్దెలబీడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఆదివారం పోలింగ్ కోసం సిబ్బంది చేస్తున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. గ్రామంలో ఎన్ని వార్డులు?ఎంత మంది ఓటర్లు ఉన్నారని ఆర్వో ను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 10 వార్డులు, 2003 మంది ఓటర్లు ఉన్నారని ఆర్వో తెలిపారు. అయితే 10 వార్డుల పోలింగ్ కోసం గదుల కొరత ఉందని పోలింగ్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఉన్న గదిలో పార్టిషన్ చేయాలని, పక్కన ఉన్న అదనపు గదిని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఒక ఓపీవో కూడా అవసరమని ఆర్వో కోరగా రిజర్వ్ లో ఉన్న వారిని రప్పించాలని కలెక్టర్ ఎంపీడీవో ను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతి కల్పించాలని, రాత్రి భోజనం ఏర్పాటు చేయించాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద తహసిల్దార్ తిరుపతయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నరసింహారెడ్డి



**కొండాపూర్ డిసెంబర్ 14 (జనం సాక్షి)** మండల కేంద్రమైన కొండాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీగా పనిచేసిన మన్ను నర్సింహారెడ్డిని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, తెలంగాణ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిల సమక్షంలో సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నరసింహారెడ్డిని నియమించారు. శనివారం మండల పరిధిలోగల మల్కాపూర్ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో నరసింహారెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేసిన సదాకుల కుమార్, సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసేందుకు గాను చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో వారి స్థానంలో మన్ను నరసింహారెడ్డిని, మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించమని తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**వెల్దండ డిసెంబర్ 13 (జనంసాక్షి)** : వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన 10 టీవీ జర్నలిస్ట్ బూత్కూరి మల్లేష్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబానికి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని భాస్కరరావు అనుచరులు, మాజీ సర్పంచ్ సూగూరు సాయి కుమార్ అతని భార్య స్వాతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మల్లేష్, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు మెంబర్లకు ఘనంగా సన్మానం

### - బిఆర్ఎస్ యువ నాయకుడు పోలే అశోక్



**వెల్దండ డిసెంబర్ 13 (జనంసాక్షి)** : వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచిన వారికి సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకగానూ బిఆర్ఎస్ పార్టీ తరుపున యువ నాయకుడు పోలే అశోక్ అందరికీ సన్మానం చేశారు. చెదురుపల్లి సర్పంచ్ గా ధన్ సింగ్ మరియు ఉప సర్పంచ్‌గా సహదేవ్ అదేవిధంగా వార్డు మెంబర్లు కొమ్ము శేఖర్,శివ యాదవ్,పోలే సాలమ్మ, చాంప్లిగా నియమి తులయ్యారు. ఈ సందర్భంగా పోలే అశోక్ మాట్లాడుతూ వాళ్లకు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అశోక్,మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాలపాడు సర్పంచ్‌కు సన్మానం



**సదాశివపేట డిసెంబర్ 13(జనం సాక్షి) :** సదాశివపేట మండలం మాలపాడ్ సర్పంచ్‌గా ఎన్నికైన దేవుని సంతోష్ గౌడ్‌ను శనివారం సంగారెడ్డి జిల్లా గౌడ సంఘం నాయకులు సంతోష్ గౌడ్‌ను శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నక్క నాగరాజ్ గౌడ్, డాక్టర్ రాజు గౌడ్,మల్లాగౌడ్,మాజీ కౌన్సిలర్ కంది ఇంద్రమోహన్ గౌడ్ అదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న భారతి



**పాపన్నపేట, డిసెంబర్ 13 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. శనివారం అమ్మవారిని మెదక్ జిల్లా ఎన్నికల పరిశీలకురాలు భారతి లక్ఒతి నాయక్ దర్శించుకున్నారు. అర్చకులు శంకర శర్మ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన అర్చకులు,సిబ్బంది వారిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఆలయ సిబ్బంది సూర్యశ్రీనివాస్,ప్రతాపరెడ్డి ఉన్నారు.

# జాజాపూర్ పోలింగ్ కేంద్రం పరిశీలన

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 13 (జనం సాక్షి):** రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహించే నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సందర్శించి ఆదివారం నాటి పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కాగా జాజాపూర్‌లో మొత్తం 12 వార్డులు , 4186 మంది ఓటర్లు ఉన్నారు. అయితే జాజాపూర్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రమని, సీసీ కెమెరాల ఏర్పాటు చేశారా లేదా అని కలెక్టర్ ఎంపిడివోను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టాలని, ఓటర్లు అధికంగా ఉన్నారని, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో జాప్యం లేకుండా చూసుకోవాలని ఆర్వో కు సూచించారు. అలాగే 2 వేల కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కోటకొండ, కొల్లంపల్లి గ్రామాలలోనూ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవో సుదర్శన్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ నోడల్ అధికారి అబ్దుల్ ఖలీల్,రంగారావు, డీపీ ఆర్వో రషీద్, పంచాయతీ సెక్రెటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

